ISKCON

# Bhakti Vriksha



## APPLY BHAGAVAD GITA INTO YOUR LIFE


### True Religion

# Kirtana



(జయ) రాధా-మాధవ (జయ) కుంజవిహారీ
(జయ) గోపి-జన-వల్లభ (జయ) గిరివరధారీ
(జయ) యశోదానందన, (జయ) వ్రజజనరంజన,
(జయ) యమునా-తీర వన-చారీ

## శ్రీ గురు ప్రణామ



ఓం అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా
చక్షుర్ ఉన్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః

***I was born in the darkest ignorance, and my spiritual master opened my eyes with the torch of knowledge. I offer my respectful obeisances unto him.***

# శ్రీల ప్రభుపాద ప్రణతి

నమ ఓం విష్ణు-పాదాయ కృష్ణ-ప్రేష్ఠాయ భూతలే ! శ్రీమతే
భక్తివేదాంత-స్వామిన్ ఇతి నామినే !!

నమస్తే సారస్వతే దేవే గౌర-వాణీ-ప్రచారిణే ! నిర్విశేష-
శూన్యవాది-పాశ్చాత్య-దేశ-తారిణే!!

***I offer my respectful obeisances unto His Divine Grace A.C. Bhaktivedanta Swami Prabhupada, who is very dear to Lord Krishna on this earth, having taken shelter at His lotus feet.***

***Our respectful obeisances are unto you, O spiritual master, servant of Sarasvati Gosvami. You are kindly preaching the message of Lord Chaitanya deva and delivering the Western countries, which are filled with impersonalism and voidism.***



## శ్రీ పంచ-తత్వ మహామంత్ర

(జయ) శ్రీ కృష్ణ చైతన్య
ప్రభు నిత్యానంద
శ్రీ అద్వైత గదాధర
శ్రీ వాసాది గౌర భక్తవృంద



హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే



# Ice breaker



What do you admire most in your parents?







## నామామృతము

*వైదిక క్రతువుల కన్నా పవిత్రనామము అత్యంత ప్రభావవంతమైనది*

వైదిక క్రతువులు, వేదాంత తత్త్వము మరియు వైదిక గూఢత్వము యొక్క అత్యున్నత ప్రయోజనము పవిత్రనామము జపించుట వలన సిద్ధిస్తుంది.

(అర్జునునికి శ్రీకృష్ణుడు): చిన్న కొలను చేత తీర్చబడు అన్ని ప్రయోజనములు, పెద్ద నీటి సముదాయములచేత ఒక్కసారిగా తీర్చబడతాయి. అదే విధంగా వేదముల యొక్క అన్ని ప్రయోజనములు వాటి వెనుక ఉన్న ఉద్దేశమును తెలుసుకున్న వానికి సిద్ధిస్తాయి.

వైదిక సారస్వతములోని కర్మకాండ విభాగమునందు చెప్పబడిన క్రతువులు మరియు యజ్ఞములు ఆత్మసాక్షాత్కారమునందు క్రమముగా పురోభివృద్ధిని పొందుటకు ప్రోత్సహిస్తాయి. మరియు ఆత్మసాక్షాత్కారము యొక్క ఉద్దేశము, భగవద్గీత (15:15) యందు స్పష్టముగా చెప్పబడినది. అన్నిటికీ ఆదికారణమైన శ్రీకృష్ణుని తెలుసుకొనుటయే వేదముల అధ్యయనము చేయుట యొక్క ఉద్దేశము. అందుచేత, ఆత్మసాక్షాత్కారమనగా కృష్ణుని మరియు అతనితో మనకు గత శాశ్వత సంబంధమును అర్థంచేసుకొనుటయే. కృష్ణునితో జీవులకు గల సంబంధము కూడా భగవద్గీత 15వ అధ్యాయములో చెప్పబడినది. జీవులు కృష్ణుని అంశలు. అందుచేత ప్రతియొక్క జీవి కృష్ణ చైతన్యమును పునరుద్ధరించుకొనుటయే వైదిక జ్ఞానము యొక్క అత్యున్నత పరిపూర్ణ స్థాయి. ఇది శ్రీమద్భాగవతము (3:33-7)లో కూడా ఈ విధముగా నిర్ధారించబడినది.

## నామామృతము CONTD>>

అహో బత స్వపచోతో గరీయాన్
యజ్జిహ్వాగ్రే వర్తతే నామ తుభ్యమ్
తేపుస్ తపస్తే జుహువుహు సస్నురార్యా
బ్రహ్మాణూచుర్నామ గృణంతి యే తే

"ఓ నా తండ్రి. నీ పవిత్రనామమును జపించు వ్యక్తి. చండాలుని (కుక్క మాంసము భుజించువాడు) వంటి హీన కుటుంబమున జన్మించినప్పటికిని, ఆత్మ సాక్షాత్కారము యొక్క అత్యున్నత స్థాయి యందు ఉపస్థితమవుతాడు. అటువంటి వ్యక్తి పవిత్ర తీర్థ స్థలములన్నిటి యందు స్నానమాచరించిన తర్వాత వైదిక క్రతువులను అనుసరించి అన్ని విధములైన తపస్సులను, యజ్ఞములను నిర్వహించి వేద సారస్వతములను ఎన్నెన్నో పర్యాయములు అధ్యయనము చేసి ఉండాలి. అటువంటి వ్యక్తి ఆర్య కుటుంబమందు అత్యుత్తమునిగా పరిగణించబడతాడు."


అందుచేత, ఎవ్వరును కేవలము ఆచారవిధులకు (క్రతువులు) బద్ధులు కాకుండా స్వర్గ రాజ్యములలో ఉత్తమ శ్రేణి ఇంద్రియ భోగము కొరకు ఉన్నతిని పొందుటయందు ఆసక్తిలేకుండా వేదముల యొక్క ఉద్దేశమును అర్థంచేసుకొనే అంత బుద్ధిశాలురై ఉండాలి. ఈ యుగములోని సామాన్య మానవునికి వేదముల క్రతువులుయొక్క నియమ నిబంధనలు ఇంకా వేదాంతములు మరియు ఉపనిషత్తుల నియమములన్నిటినీ అనుసరించుట సాధ్యము కాదు. వేదముల ఉద్దేశములను ఆచరించుటకు అత్యంత సమయము, శక్తి, జ్ఞానము మరియు ద్రవ్య పదార్థములు అవసరము. ఈ యుగములో అది సాధ్యపడనిది. దిగజారిన సమస్త ఆత్మలను విముక్తి గావించే శ్రీచైతన్య మహాప్రభువుచే ఆదేశించబడిన భగవంతుని పవిత్ర నామ జపము ద్వారా వేద సంస్కృతి యొక్క ఉత్తమ ప్రయోజనము సమకూరుతుంది.

yāvān artha udapāne sarvataḥ saṁplutodake
tāvān sarveṣu vedeṣu brāhmaṇasya vijānataḥ



**All purposes that are served by the small pond can at once be served by the great reservoirs of water. Similarly, all the purposes of the Vedas can be served to one who knows the purpose behind them.**




## ధర్మ మనగానేమి?


ప్రధానంగా మతం భగవానుని తెలుసుకోవడం, ఆయనను ప్రేమించడం. అదే నిజంగా మతం అంటే!

కాని ఈ రోజులలో సరి అయిన శిక్షణ లోపించడం వలన ఎవ్వరూ భగవానుని తెలుసుకోవడమే లేదు. ఇంక ఆయనను ప్రేమించడం ఎలా సాధ్యం? జనం కేవలం చర్చికి వెళ్లి "ఓ దేవుడా!" మాకు మా దినవెచ్చ అనుగ్రహించు" అని ప్రార్థించడంలో సంతృప్తి చెందుతున్నారు.

శ్రీమద్భాగవతంలో ఇలాంటి మతం వంచనా పూర్వకమైన మతం అని వివరించబడింది. ఎందుకంటే ఈ మతం లక్ష్యం దేవుణ్ణి తెలుసుకోవటం గాని, ప్రేమించడం గాని కాదు. కేవలం ఎంతో కొంత తమ స్వంత లాభాన్ని సాధించుకోవడం!

దీని అర్థం ఏమిటంటే నేను ఒక మతాన్ని అనుసరిస్తున్నానని చెప్పకుంటూ దేవుణ్ణి తెలుసుకోవడం ఎలాగో నేర్చుకోకపోతే నేను కేవలం ఒక వంచన పూర్వకమైన మతాన్ని అనుసరిస్తున్నట్లు.


"RELIGION MEANS TO KNOW GOD AND TO LOVE HIM."
A.C. BHAKTIVEDANTA SWAMI PRABHUPADA JI
BHAKTI DARSHAN



If you love Krishna in any capacity,
you shall never be frustrated because
everything in Krishna is
Perfect, Eternal, Blissful,
and full of Knowledge.


## ధర్మ మనగానేమి? CONTD>>

భగవానుని తెలుసుకోవడం ఎలాగో, ఆయనను ప్రేమించడం ఎలాగో బోధించే ప్రతి గురువూ ప్రామాణిక ఆధ్యాత్మిక గురువే. ఒక్కొక్కప్పడు కొంతమంది దుర్మార్గులు నేను "భగవానుణ్ణి" అంటూ ప్రజలను తప్ప దారి పట్టిస్తున్నారు. భగవానుడంటే ఎవరో తెలియక అమాయక ప్రజలు వారి మాటలు నమ్ముతూ వుంటారు.

భగవానుడెవరో ఆయనను ఎలా ప్రేమించాలో తెలుసుకోవాలంటే మీరు శ్రద్ధాళుడవైన శిష్యుడవు కావాలి! లేకపోతే కేవలం మీ కాలాన్ని వృధా చేసుకున్న వారే అవుతారు.

భగవద్గీతలోనూ, శ్రీమద్భాగవతంలోనూ ఉన్న ఉపదేశాలు అనుష్ఠించడం ద్వారా దేవాది దేవుడైన కృష్ణుణ్ణి తెలుసుకోగల శాస్త్రాన్ని మేము బోధిస్తున్నాము. ఆ గ్రంధాలు మన ఒకే ఒక కర్తవ్యం. భగవానుణ్ణి ప్రేమించడం అని బోధిస్తున్నాయి. మన అవసరాలను తీర్చమని కాదు, మనం భగవంతుణ్ణి కోరవలసింది. ఆ ప్రభువు ప్రతీ ఒకరి అవసరాలు -- చివరికి ఏ మతాన్ని పాటించని వారి అవసరాలను కూడా తీరుస్తాడు. ఉదాహరణకు పిల్లులకు, కుక్కలకూ ఏ మతమూ లేదు. అయినా కృష్ణుడు వాటి అవసరాలను కూడా తీరుస్తూనే ఉన్నా, మరి మన దిన వెచ్చం అనుగ్రహించమని కృష్ణున్ని ఎందుకు వేడుకోవడం ? ఆయన ఎలాగూ వాటిని మనకు ఇస్తూనే ఉన్నాడు. నిజమైన మతం అంటే ఆ స్వామిని ప్రేమించడం ఎలాగో నేర్చుకోవడం.


ŚRIMAD BHAGAVATAM
BHAGAVAD-GITA AS IT IS


-∞ ...... -3 -2 -1 0 +1 +2 +3 ...... +∞
Karmis
Jnanis
Devotees
THE CONSCIOUSNESS GRAPH










## ధర్మ మనగానేమి? CONTD>>

ఉత్తమ శ్రేణికి చెందిన మతం ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా భగవానుణ్ణి ప్రేమించడమెలాగో నేర్పుతుంది. స్వలాభం కోసం భగవానుణ్ణి సేవించడం వ్యాపారం అవుతుంది గాని, ప్రేమ అనిపించుకోదు. నిజమైన భగవత్ప్రేమ "అహైతుకి అప్రతిహతా" ఏ భౌతిక కారణమూ దానిని నిరోధించలేదు. అది ఎలాంటి షరతులు లేనిది. ఎవరైన వాస్తవంగా భగవంతుణ్ణి ప్రేమించదలచుకుంటే అతనికి ఎలాంటి ప్రతిబంధకమూ లేదు. ధనికుడైనా, పేదవాడైనా, యువకుడైనా, వృద్ధుడైనా, నల్లజాతివాడైనా, తెల్లజాతివాడైనా, ఎవరైనా ఆయనను ప్రేమించగలరు.

మనుష్యులలో నాలుగు తరగతుల వారుంటారు. కర్మిష్టులు, జ్ఞానులు, యోగులు, భక్తులు అని. ఈ నలుగురూ వేరు వేరు గమ్యాలను చేరుకుంటారు. కర్మిష్టులు ఏదో భౌతిక లాభం కోసం కర్మ చేస్తారు.

జ్ఞాని ఆలోచనాపరుడు. అతడెలా ఆలోచిస్తాడు : "నేను ఎందుకు ఇంత కష్టపడి పనిచేస్తున్నాను? పక్షులూ, తేనెటీగలకూ, ఏనుగులకూ, ఇతర ప్రాణులకూ ఒక వృత్తి అంటూ లేదు. అయినా వాటికి ఆహారం లభిస్తుంది. అలాంటప్పుడు నేనెందుకు ఇంత కష్టపడి పనిచేయాలి? అంతకంటే జననం - మరణం - జర - వ్యాధి మొదలైన వాని తత్త్వాన్ని గురించి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు. జ్ఞానులు అమరులు కవాలని ప్రయత్నిస్తారు. భగవానుని అస్తిత్వంలో తాము లీనం కాగలిగితే తమకింక జనన, మరణ, జరా, వ్యాధుల బాధ ఉండదు గదా అని వారు తలపోస్తారు.


bhaktya mam abhijanati
One can know me only by devotion
भक्त्या मामभिजानाति
मुझे केवल भक्ति से ही जाना जा सकता है
Bhagvan Shri Krishna,
Shrimad Bhagvat Gita: Ch18: Sh 55

## ధర్మ మనగానేమి? CONTD>>

ఇక యోగులు లోకాన్ని ఆశ్చర్యపరిచే ఇంద్రియాతీత శక్తులు సాధించాలని ప్రయత్నిస్తారు. ఉదాహరణకు ఒక యోగి అణురూపం ధరించగలడు. అతనిని మీరు ఒక గదిలో పెట్టి బంధించినా, ఏ చిన్న సందులో నుంచి అయినా అతడు బయటకు రాగలడు. ఇట్టి ఇంద్రజాలాలను ప్రదర్శించడం వలన వెంటనే యోగిని మహానుభావుడుగా లోకం అంగీకరిస్తుంది. అయితే ఆధునిక కాలంలోని యోగులు కేవలం కొన్ని ఇంద్రజాలాలను ప్రదర్శిస్తారు తప్ప వారికి నిజమైన యోగశక్తులు లేవు. నిజమైన యోగికి అతీంద్రియ శక్తులు ఉంటాయి. కాని అవి ఆధ్యాత్మికమైన శక్తులు కావు. భౌతిక శక్తులే!

కాని భక్తులు మాత్రం తమ కోసం ఏదీ కోరరు. అతడు కేవలం ఒక తల్లి బిడ్డకు సేవ చేసినట్లు సహజ ప్రేమతో భగవంతుని సేవిస్తాడు. తల్లి తన బిడ్డకు చేసే సేవలో ఎలాంటి ప్రతిఫలాపేక్షా ఉండదు. కేవలం మాతృవాత్సల్యం వల్లనే ఆమె బిడ్డనే సాకుతుంది.

**ధర్మ మనగానేమి?** CONTD>>

దేవుని ప్రేమించడంలో మీరు ఆ స్థాయికి చేరుకోగలిగితే అదే పరిపూర్ణత. కర్మిష్ఠిగాని, జ్ఞానిగాని, యోగిగాని భగవంతుని తెలుసుకోలేరు. భక్తులే ఆ స్వామిని తెలుసుకోగలరు. భగవద్గీతలో (18:55) కృష్ణుడు 'భక్త్యా మాం అభిజానాతి' (కేవలం భక్తి సాధన వలననే ఎవరైనా భగవంతుని గుర్తించగలుగుతారు) అంటాడు. ఇతర విధానాల ద్వారా ఎవరైనా తనను గుర్తించగలరని కృష్ణుడు ఎక్కడా చెప్పలేదు. కేవలం భక్తి ఒక్కటే అందుకు సరి అయిన సాధనం. భగవానుని గుర్తించి ప్రేమించడంలో మీకు ఆసక్తి ఉంటే మీరు భక్తి మార్గాన్ని అంగీకరించాలి. ఏ ఇతర మార్గము మీకు తోడ్పడదు.

***ఆత్మ సాక్షాత్కార శాస్త్రం***

# DISCOVERY

కనుగొనండి :



1. నిజమైన మతం అంటే ఏమిటి ?
2. ఎవరు నిజమైన ఆధ్యాత్మిక గురువు ?

# UNDERSTANDING



**అవగాహన :**

1. నిజమైన మతమును పాటించుట నుండి ఏ ఏ విధములుగా జనులు మోసగింపబడుతున్నారు?
2. మీకు కృష్ణచైతన్యం ఏమి బోధిస్తుంది ?
3. కర్మి, జ్ఞాని, యోగి మరియు భక్తుడు అనగా ఎవరో వర్ణించండి?
4. ఎందుచేత భక్తి అన్నిటికంటే ఉత్తమమైనది?

# APPLICATION

**అనువర్తనము :**

1. మీరు మతమును పాటించుట ద్వారా ఏమి పొందాలనుకుంటున్నారో, దానినే ఎందుకు కోరుకుంటున్నారో అందరితో మీ భావాలను పంచుకోండి.



**ప్రచారమే సర్వసారము** కృష్ణ చైతన్యమును వ్యాపింపచేయుటయే సమాజమునకు లభించు అత్యున్నత ప్రయోజనము


ప్రియమైన అర్జున, ఎవ్వరు పూర్వ కార్యకలాపముల అపరిశుద్ధముల నుండి, మానసిక కల్పనల నుండి విముక్తులై, ప్రతి యొక్క జీవితో స్నేహభావముతో వ్యవహరిస్తూ, నాయొక్క శుద్ధ భక్తియుక్త సేవ యందు నిమగ్నమై ఉండునో అతడు నిశ్చయముగా నన్ను చేరును.

కృష్ణుని భక్తుడు ప్రతియొక్కరితో స్నేహముగా ఉంటాడు. అందుచేత అతనికి శత్రువులు ఉండరని ఇక్కడ చెప్పబడినది. ఇది ఎలాగ? కృష్ణ చైతన్యమునుండి ఉపస్థితమైన భక్తుడు, కేవలం కృష్ణునికి నెరవేర్చు భక్తియుక్త సేవ మాత్రమే, ఒక వ్యక్తిని జీవితపు అన్ని సమస్యల నుండి విముక్తుణ్ని గావిస్తుందని తెలుసుకుంటాడు. దీని స్వీయ అనుభవము అతనికి ఉండుట వలన, అతడు ఈ కృష్ణచైతన్య విధానమును మానవ సమాజముకు పరిచయము చేయాలనుకుంటాడు. ఈ భగవత చైతన్యమును వ్యాప్తి చేయడానికి తమ జీవితములను అపాయముల పాలు చేసుకున్న భగవంతుని అభక్తులెందరి ఉదాహరణలో మనకు చరిత్రలో ఉన్నవి. దానికి గొప్ప ఉదాహరణ శ్రీ ఏసుక్రీస్తు.

## ప్రచారమే సర్వసారము


అతడు భక్తులచే సిలువ వేయబడ్డాడు. అయిన అతడు తన జీవితమును భగవత్ చైతన్యమును వ్యాప్తి చేయడానికి త్యాగము చేశాడు. అదే విధముగా, భారతదేశములో కూడా హరిదాస ఠాకూరు వంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అటువంటి ఆపదలను ఎందుకు తీసుకున్నారు? ఎందుకంటే వారు కృష్ణ చైతన్యమును వ్యాపింపచేయదలచారు. మరి అది కష్టములతో కూడినది. ఒక కృష్ణ చైతన్యముగల వ్యక్తికి ఎవరైన ఒక మనిషి కష్టములనుభవిస్తున్నాడంటే అది కృష్ణునితో తనకున్న శాశ్వత సంబంధమును మరచిపోయుండుటవలననేనని అతడు తెలుసుకుంటాడు. అందుచేత, తన తోటివారిని సర్వ భౌతిక కష్టముల నుండి విముక్తి గావించుటయే మానవ సమాజముకు ఎవరైన చేయగలిగే అత్యున్నత ప్రయోజనము. ఆ విధముగా ఒక శుద్ధభక్తుడు, భగవత్సేవలో నిమగ్నమై ఉంటాడు.

*భగవద్గీత 11:55*




i and krsna







# శ్రీ వైష్ణవ ప్రణామ

వాఞ్ఛా కల్పతరుభ్యశ్చ
కృపా-సింధుభ్య ఏవ చ
పతితానామ్ పావనేభ్యో
వైష్ణవేభ్యో నమో నమః



Thank You

